A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 46 ఆదివారం 13 08-2023 ఆగస్టు పేజీలు 4. వేల :4 /

## పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై

# విరుచుకుపడిన ప్రధాని

పశ్చిమ బెంగాల్ మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)పై ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల జరిగిన పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఆ పార్టీ రక్తంతో ఆడుకుందని విమర్శించారు. బెంగాల్‌లోని క్షేత్రీయ పంచాయతీ రాజ్ పరిషత్ సమావేశంలో వర్చువల్‌గా మాట్లాడిన ప్రధాని అధికార టీఎంసీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ ఓటర్లను బెదిరిస్తోందని, వారి జీవితాలను నరకం చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి తమను తాము చాంపియన్లుగా అభివర్ణించుకునే వారే ఈవీఎంలను తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని మోదీ అన్నారు. 'టీఎంసీ పార్టీ గూండాలకు కాంట్రాక్టు ఇచ్చి ఓట్ల లెక్కింపు రోజున బూత్‌ను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది. అంతటితో ఆగకుండా తమ పని పూర్తి చేయడానికి ప్రాణాంతక దాడులకు పాల్పడింది' అని ప్రధాని పేర్కొన్నారు. జులై 8న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తీవ్ర హింసాకాండ జరిగింది. ఈ ఎన్నికల్లో టీఎంసీ విజయం సాధించింది. దాదాపు 80 శాతం గ్రామ పంచాయతీలు, 92 శాతం పంచాయతీ సమితులు గెలుచుకోవడంతో పాటు రాష్ట్రంలోని 20 జిల్లా పరిషత్‌లను పార్టీ గెలుచుకుంది. బెంగాల్‌లో పంచాయితీ ఎన్నికలకు సమయంలో జరిగిన హింసలో మొత్తం 40 మంది మరణించినట్టు వార్తలు వచ్చాయి.





## ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుతో పాటు మరో మూడు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదముద్ర

- చట్టరూపం దాల్చిన నాలుగు బిల్లులు
- కేంద్రం చేతుల్లోకి వెళ్లిపోయిన ఢిల్లీ అధికారుల నియామకాలు, బదిలీలు
- ఢిల్లీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు

ఢిల్లీ సర్వీసుల బిల్లు చట్టరూపం దాల్చింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లు లోక్ సభ, రాజ్యసభ ఆమోదం పొందింది. తాజాగా దీనికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ఈ నేపథ్యంలో బిల్లు చట్టరూపం దాల్చింది. బిల్లు చట్టరూపం దాల్చడంతో ఇకపై ఢిల్లీలో ఐఏఎస్, ఐపీఎస్ లు సహా ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదిలీలపై నియంత్రణ కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి వెళ్లిపోయింది. ఢిల్లీ బిల్లుతో పాటు మరో మూడు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. వీటిలో డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, జనన మరణాల రిజిస్ట్రేషన్ బిల్లు, జన విశ్వాస్ బిల్లు ఉన్నాయి. మరోవైపు ఢిల్లీ సర్వీసుల బిల్లుపై చర్చ సందర్భంగా ఉభయ సభల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అయితే అధికారపక్షానికి ఎక్కువ మెజార్టీ ఉండటంతో బిల్లులు పాసయ్యాయి.

## దండుపాళ్యం బ్యాచ్‌లా వాలంటీర్ల వ్యవస్థ..

### -పవన్ కల్యాణ్ నిప్పులు

వాలంటీర్ల వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి నిప్పులుచెరిగారు. వాలంటీర్ల వ్యవస్థ దండుపాళ్యం బ్యాచ్‌లా తయారైందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒంటరి మహిళల ఇళ్లకు వెళ్లి గొంతులు కోస్తున్నారని ఆరోపించారు. తనపై విధించిన ఆంక్షలు వాలంటీర్లకూ విధిస్తే రాష్ట్రంలో అరాచకాలు ఉండవని అన్నారు. వాలంటీర్ ఉద్యోగానికి పోలీస్ వెరిఫికేషన్ చేయాలని డిమాండ్ చేశారు.వారాహి యాత్రలో భాగంగా విశాఖపట్నంలో పర్యటిస్తున్న పవన్.. పెందుర్తిలో వాలంటీర్ చేతిలో హత్యకు గురైన వృద్ధురాలి కుటుంబాన్ని పరామర్శించారు. తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వృద్ధురాలిని వాలంటీర్ చంపేస్తే అధికార పక్షం నుంచి స్పందనే లేదని విమర్శించారు. ప్రతి కుటుంబం.. తమ పిల్లలు, మహిళల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తరాంధ్ర, విశాఖ నుంచే మహిళలు ఎక్కువగా అదృశ్యమవుతున్నారని అన్నారు. గతంలో మహిళల మిస్సింగ్ గురించి పరిశోధన సంస్థలు చెప్పిన గణాంకాలనే తానూ చెప్పానని అన్నారు. వ్యవస్థలో తప్పులుంటే సరిదిద్దుకోవాలని హితవుపలికారు




## పోలీసులపై దాడి చేస్తే సహించేదిలేదు:

ఏపీ డీజీపీ హెచ్చరిక -ఇటీవల పుంగనూరు, అంగళ్లులో ఉద్రిక్త పరిస్థితులు

ఇటీవల పుంగనూరులో జరిగిన పరిణామాల నేపథ్యంలో ఏపీ డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పుంగనూరులో పోలీసులపై అల్లరి మూకలు దాడులకు పాల్పడ్డాయని, ఇలాంటి దాడులను పోలీస్ శాఖ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ఎవరైనా సరే... శాంతిభద్రతలను దెబ్బతీసే విధంగా ప్రకటనలు చేసినా, పోలీసులపై దాడి చేసినా తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, పుంగనూరులో పోలీసులపై దాడి చేసిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, పుంగనూరు దాడి ఘటనలో పాల్గొంది బయటి వ్యక్తులా? స్థానికులా? అనే దానిపై నిశితంగా విచారణ జరుపుతున్నట్టు డీజీపీ వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటివరకు 80 మందిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. పోలీసు డిపార్ట్ మెంట్



అందరి కోసం పనిచేస్తుందన్న విషయాన్ని రాజకీయ పార్టీలు గ్రహించాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజకీయ పార్టీలు తమకు సహకరించాలని అన్నారు.

## ఇన్నాళ్లూ చిరంజీవిని పెద్దమనిషిగా భావించాం!: రోజా

ద ఇన్నాళ్లూ చిరంజీవి పెద్దమనిషిగా, బ్యాలెన్స్‌డ్‌గా ఉండే వ్యక్తి అని భావించామని, కానీ సడన్‌గా ఆయనకు ఏమైందో కానీ జగన్‌కు సలహాలు ఇస్తూ విషం చిమ్మడం ప్రారంభించారని మంత్రి ఆర్కే రోజా అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇటీవల చిరంజీవి చేసిన వ్యాఖ్యలను మరోసారి తప్పుబట్టారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ లు ఏపీలో ఇల్లు కట్టుకొని ఇక్కడే ఉంటామని ఎప్పుడైనా చెప్పారా? వారికి కనీసం ఆ ఆలోచన వచ్చిందా? అని ప్రశ్నించారు.కానీ జగన్ ఎమ్మెల్యేగా ఇడుపులపాయలో ఇల్లు నిర్మించుకొని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నారని, ఆ తర్వాత ప్రతిపక్ష నేతగా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్నారన్నారు. జగన్ తన తండ్రి ఆశయాలను ముందుకు నడిపించే ఉద్దేశ్యంతో ముందుకు సాగారని, ఎన్ని కష్టాలు, అవమానాలు, నిందలు వచ్చినా భరించారన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి వాటిని తీరుస్తానని భరోసా ఇచ్చారని, ఇప్పుడు అందుకు అనుగుణంగా పని చేస్తున్నారన్నారు.



## ఆదాయపు పన్ను మీకు వాపసు చేయబడిదంటూ మోసం.

### -మీ మొబైల్ లో ఉన్న డేటా మొత్తం సైబర్ నేరగాల చేతికి చేరుతాయి- -ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - నంద్యాల జిల్లా ఎస్పీరఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 12:.

రోజురోజుకీ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న తరుణంలో సైబర్ నేరగాళ్లు కొత్తరకం మోశాలకు తెరలేపడం జరుగుతుంది.ఈ సంధర్భంగా సైబర్ నేరగాళ్లు " మీకు ఆదాయపు పన్ను వాపసు ఆమోదించబడింది. 15,490/-, మొత్తం త్వరలో మీ ఖాతాలో జమ చేయబడుతుంది. దయచేసి మీ ఖాతా నంబర్ 5%శశశశశ%6755ని ధృవీకరించండి. ఇది సరైనది కాకపోతే, దయచేసి దిగువ లింక్‌ని సందర్శించడం ద్వారా మీ బ్యాంక్ ఖాతా సమాచారాన్ని నవీకరించండి. %ప్ట్రజూం://ఎఫ్.శ్రీఎ/20ఒజుో్ఖ%6 అంటూ" సరికొత్త మోసానికి తెరలేపడం జరుగుతుంది.కావున మీరు పై లింకును నమ్మి క్లిక్ చేసి మోసపోవద్దు. ఒకవేల లింక్ చేసినట్లయితే రిజిస్ట్రేషన్ కోసం అంటూ వ్యక్తిగత వివరాలను సేకరించి మొబైల్ నెంబర్ కు ఓటిపి ని సైబర్ నేరగాళ్లు పంపుతారు.

మెసేజ్ వచ్చిన ఓటీపీని మొబైల్ నందు ఎంటర్ చేయగానే మన మొబైల్ పూర్తిగా సైబర్ నేరగాళ్ల చేత రిమోట్ కంట్రోల్ యాక్సెస్ చేయబడుతుంది, అప్పుడు మీ యొక్క మొబైల్ లో ఉన్న ఫోటోలు, వీడియోలు, కాంటాక్ట్ నెంబర్లు, బ్యాంకు వివరాలు, ఇతరత్రా వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చేరుతాయి.మీ నియంత్రణ కోల్పోయి సైబర్ నేరగాళ్ల చేత నియంత్రించబడుతుందని,తర్వాత గంటల వ్యవధిలోనే బ్యాంకు అకౌంట్ లో ఉన్న నగదు మాయం అవుతూ వస్తుంది. కావున దయచేసి ప్రజలు గమనించవలసిన విషయం ఏమిటంటే.ఈ విధంగా లింకు పంపించడం వంటివి జరుగుతున్నాయని గ్రహించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మీరు అప్రమత్తంగా ఉంటూ మీ కుటుంబ సభ్యులను మీ స్నేహితులను కూడా అప్రమత్తం చేస్తూ సైబర్ నేరగాళ్ల ఉచ్చులు పడకుండా జీవించాలని నంద్యాల జిల్లా ఎస్పీరఘువీర్ రెడ్డి ప్రజలకు




సూచించారు.ప్రజలు ఎవరైనా ఈ తరహాలో మోసపోయి ఉంటే వెంటనే సైబర్ సెల్ కంప్లైంట్ నెంబర్ 1930 కు గాని %షషష.ఏఎసవతీఏతీఱఎవ.స్త్రశీఇ.ఱఅ% లో ఫిర్యాదు చేయాలి లేదా నంద్యాల సైబర్ సెల్ నెంబర్ 9154987034 కు కాల్ చెయ్యండి.

## తెలుగు తమ్ముళ్లూ, జర భద్రం' అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్

వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సోషల్ మీడియా అనుసంధాన వేదిక ట్విట్టర్ (ఎక్స్) ద్వారా ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీపై పరోక్ష విమర్శలు గుప్పిస్తున్నారు. టీడీపీ వచ్చే ఎన్నికల్లో సున్నా సీట్లకు పడిపోతుందని ట్వీట్ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉన్నారు కాబట్టే 2019లో మిమ్మల్ని 23కు దించేశారని టీడీపీని ఉద్దేశించి శనివారం ట్వీట్ చేశారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు పాతాళానికి తొక్కేశారని, 2024 నాటికి మరింత అప్రమత్తతతో పూర్తిగా బంగాళాఖాతంలో కలిపేస్తారని పేర్కొన్నారు. అప్పుడు మిగిలేది టీడీపీకి 0/175 అన్నారు. తెలుగు తమ్ముళ్లు జరభద్రం అంటూ ట్వీట్ ముగించారు.ఉదయం కూడా జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ఓ ట్వీట్ చేశారు. అధికారంలోకి వస్తే వారి అంతుచూస్తా, వీరికి తోక కత్తిరిస్తా, వారి సాయంతో వీరిని కంట్రోల్ చేస్తా, ప్రకృతిని నియంత్రిస్తా, అది చేయనివ్వను.. ఇది చేయనివ్వనంటూ టీడీపీ, విపక్ష నేతలు రోడ్లపై, ఇళ్ల పైకప్పులెక్కి అరుస్తున్నారని, ఇందుకోసమా ప్రజలు మీకు ఓట్లెయ్యాలి? అని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.



# సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం చేస్తాం.

అంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు12:
సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాలు చేస్తామని ఫ్యాఫ్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హృదయరరాజు అన్నారు. ఫ్యాఫ్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నంద్యాల కలెక్టర్ కార్యాలయం వద్ద నంద్యాల జిల్లా చైర్మన్ మాధవ స్వామి , జిల్లా సెక్రటరీ జనరల్ సుబ్బన్న గారి ఆధ్వర్యంలో 12 గంటల ధర్నా కార్యక్రమాన్ని ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హృదయ రాజు మాట్లాడుతూ విద్యా రంగాన్ని సర్వ నాశనం చేసే విధంగా ఉన్న జి. ఓ.117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ప్రభుత్వ పాఠశాలల మనుగడ అండకారమవుతుంది. పేద,బడుగు,బలహీన మైనారిటీ వర్గాలకు విద్య అందకుండా పోతుందని తెలిపారు.సి.పి.ఎస్.ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పురారుద్దరించే వరకు ఉద్యమం చేస్తామని, సెప్టెంబర్ 1 వ తేదీన విజయవాడ లో భారీఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పి ఆర్ సి పెండింగ్ అరియర్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు. నూతన విద్యావిధానం లో అనేక లోపాలు ఉన్నాయన్నారు. మాతృ భాషలో విద్యా బోధన కొనసాగాలని అనేక మంది మేధావులు తెలుపుతున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆంగ్ల భాషలోనే విద్య కొనసాగాలని ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 క్రింద జీతాలు చెల్లించాలని కోరారు. కే.జి.బి.పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మా డిమాండ్లు నెరవేర్చకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తోందనీ హెచ్చరించారు. విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ గారు ఉపాధ్యాయుల పట్ల అవమానకరంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకోకుండా,ఉపాధ్యాయులపై పనిభారం పెంచి విద్యా బోధనకు ఆటంకం కలిగిస్తూ నాణ్యమైన విద్య కోరడం హాస్యాస్పదం అన్నారు. నాడు నేడు పనులను, బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను తప్పించాలని డిమాండ్ చేశారు.

## జగనన్నకు చెబుదాం - స్పందన" కార్యక్రమం రద్దు

### -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

అంధ్రప్రగతినంద్యాల,ఆగస్టు 12:
ఈనెల 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని ఈ నెల 14వ తేదీ నిర్వహించాల్సిన"జగనన్నకు చెబుదాం – స్పందన" కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో నిర్వహించే "జగనన్నకు చెబుదాం – స్పందన" కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అయితే మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో జరిగే "జగనన్నకు చెబుదాం – స్పందన" కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జాతీయ స్థాయిలో శ్రీ రామకృష్ణ డిగ్రీ & పిజి కళాశాల జాతీయ స్థాయి అండర్ గ్రాడ్యుయేట్ ఫెస్ట్ వసంతోత్సవం.



అంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు12:
2కె23 స్వాగత నృత్యంతో ప్రారంభించబడింది– బి బి ఏ విద్యార్థుల ఈ ఫెస్ట్ కు ముఖ్య అతిథిగా నంద్యాల ఎం.పీ. పోచబ్రహ్మానంద రెడ్డి గారు ఫెస్ట్‌కి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వారిని చైతన్యపరిచారు. చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణా రెడ్డి మరియు డైరెక్టర్ జీ హేమంత్ రెడ్డి ఈవెంట్ నిర్వహించిన బీబీఏ విద్యార్థులను అభినందించారు.మొదటగా జ్యోతిప్రజ్వలన తో ఈ వసంతోత్సవ%శీ% ప్రారంభం జరిగింది. స్ప్రింగ్ ఫెస్ట్ లో ముఖ్యంగా ప్రీజాంటమ్, పద్మవ్యూహం, బ్రిలియంట్ బ్రెయిన్, ఫస్టల్, కల్చరల్ యాక్టివిట్ ఉంటాయి.ఇది 10వ జాతీయ స్థాయి. అండర్ గ్రాడ్యుయేట్ పరీక్ష విజయవంతంగా నిర్వహించబడుతోంది. ఈవెంట్ యొక్క ముఖ్య అతిథి ఎంపీ పోచబ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ఈవెంట్స్ వల్ల విద్యార్థులలో మనోవిజ్ఞాన ప్రజ్ఞ పెరుగుతుందని అప్పుడే విద్యార్థులు చైతన్య వంతులుగా తయారు అవ్తరని మాట్లాడారు. చైర్మన్ సర్ ప్రొఫెసర్ జీ. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఇది మా కాలేజ్ లో గత 10 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని, దేశం లోని అన్ని రాష్ట్రాల నుండి విద్యార్థుల పోటీ పడతారని ఇటువంటి ప్రోగ్రామ్ వల్ల విద్యార్థి పరిపూర్ణ విద్యార్థిగా తయారు అవుతారని ఇటువంటివి చాలా అవసరం అని చెప్పారు.డైరెక్టర్ సర్ జి. హేమంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇలాంటి ఫెస్ట్ నిర్వహించడం చాలా అరుదు అని అయిన మన కాలేజ్ ఇలాంటి చాలా ఫెస్ట్ లు కట్చితంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథులు పాటు ఏస్ ఆర్ కె ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ మేడం. విజయకుమారి, ఎస్టేట్ మనేజర్ ఏఎస్ ప్రగతి రెడ్డి గారు , కన్వీనర్ ఎం. ఇంతియాజ్ అహ్మద్, ఎం శ్రావణి కుమారి. అధ్యాపకులు మరియు. వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో జరుగు పోరుబాటను జయప్రదం చేయండి.

ఆంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు12:
నంద్యాల సాయిబాబా నగర్ లో ఉన్న స్వామి రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో వేలాదిమంది సొంత ఇల్లు .స్థలాలు లేక బాడిగ ఇండ్లలో నివాసాలు ఉంటూ రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు పెరగడం వల్ల అద్దె ఇంట్లో ఉండేవారు అద్దె డబ్బులు కట్టలేని పరిస్థితిలో ఇబ్బందులకు గురి అవుతున్నారు ఒక కుటుంబంలో ఐదు మంది కొడుకులు ఉంటే వారికి కొంతమందికి మాత్రమే ఒక సెంటు స్థలం పట్టా మాత్రమే ఇచ్చారు ఆ కుటుంబంలో పెళ్లిళ్లు అయిన వారు బాడుగ ఇండ్లలో కాపురం ఉంటున్నారు గత ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది వారి పేర్లను ఆన్లైన్లో ఉంచడం వల్ల వారికి ఇండ్ల స్థలాలు ఉన్నాయని వారి పేర్లు రాకపోవడం వల్ల వారికి తీవ్ర అన్యాయం జరుగుతుంది ఇల్లు లేని నిరుపేదలు మాకు ఇల్లు లేవని అధికారులకు అర్జీ ఇచ్చిన వారికి ప్రభుత్వ జీవో ప్రకారం 90 రోజులలో నివాస స్థలాలు ఇవ్వాలని ఉంది కానీ అది అమలు కావడం లేదు ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలనుకుంటే ప్రభుత్వ పోరంబోకు భూములు పట్టణంలో వందలాది ఎకరాలు ఉన్నాయి వాటిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశం ఉంది కావున ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవడానికి



సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 16వ తారీఖున స్థానిక టేక్కే మార్కెట్ యార్డ్ నుండి ఇల్లు లేని నిరుపేదలతో పెద్ద ఎత్తున పోరుబాట నిర్వహించడం జరుగుతుందని అన్నారు కనుక పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరడమైనది.

# కేసికి నీటి విడుదల చేయకపోతే ఎమ్మెల్యే ల ఇళ్లు ముట్టడిస్తాం...సీపీఐ.

అంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు12:
నంద్యాల జిల్లా వ్యాప్తంగా 1.65వేల ఎకరాలకు జిల్లా రైతులకు అండగా ఉన్న కేసి కెనాల్ కు జూన్ మాసం లో రావలసిన సాగునీళ్లు అధికారులు, జిల్లా ఎమ్మెల్యే ల పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆగస్టు పూర్తవుతున్నా రాకపోవడం సిగ్గుచేటని పోతిరెడ్డిపాడు దగ్గర గేట్లు ఎత్తుతున్న పాలకులకు కెసికెనాల్లో నీళ్ల విడుదల చేయాలని తెలియదా అని ఓట్లు వేసిన ప్రజలకంటే బయట ప్రాంత అభివృద్దే ముఖ్యమా అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫకృదిన్ హెచ్చరించారు..శనివారం నంద్యాల జిల్లా కేసి కెనాల్ ఎగ్జక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం తిరుమలేశ్వ రెడ్డి కి సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి త్యాగం చేసిన ఈ జిల్లా రైతులను పాలకులు విస్మరిస్తున్నారు కనీసం పంట పొలాలకు నిరందించలేని పరిస్థితిలో ఉన్నారని వారు విమర్శించారు.కేసి రైతుల పొలాలు బీడీ భూములుగా మారుతున్న కనిపించడం లేదా అని జిల్లా ఎమ్మెల్యే లను ప్రశ్నించారు.నిన్నటి రోజున పోతిరెడ్డి పాడు దగ్గర హంగామా చేస్తూ జిల్లాలో ఉన్న ఏమ్మెల్యేలు ఎంపీలు క్రిందకు నీరు వదిలారు తప్ప ఓట్లేసిన జిల్లా కేసి కెనాల్ రైతుల పరిస్థితి ఆలోచించలేదన్నారు.సమయానికి సాగునీరు వదలకుంటే కేసి క్రింద సాగుచేసే వర్రీ రైతులు పొలాలు బీడు భూములుగా మారుతాయ్యన్నారు.. చేతకాక పోతే క్రాఫ్ హాలీడే ప్రకటించి నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే అధికారులు చెప్పినట్లుగా అరతడి



విత్తనాలు వేసుకున్న రైతులు మొలవక పంట చెడగొట్టిన పరిస్థితి ఉందన్నారు. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఎమ్మెల్యే ల ఇళ్లు ముట్టడిస్తామని, ముచ్చుమర్రి దగ్గర ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు.

అంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు12:
ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ దగ్గర ఉన్నటువంటి వెంకటేశ్వర జూనియర్ కళాశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రంగ నాయుడు పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి, అనంతరం ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగనాయుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పైన ఏఐఎస్ఎఫ్ చేస్తున్నటువంటి పోరాటాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థులకు చిన్న వయసు నుండే మతోన్మాద భావజాలం మెదడులోకి ఎక్కించి ఈ దేశాన్ని మతోన్మాదం వైపు నడిపించడం కోసం చిలక పంచాంగం, జ్యోతిష్యం మతోన్మాదానికి సంబంధించిన అంశాలను విద్యా విధానంలోకి తీసుకువచ్చి నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా విధానాన్ని పూర్తిగా బ్రస్టు



ప్రశ్నించే ప్రయత్నాలు చేస్తున్నారని వీటిని విద్యార్థులుగా తిప్పి కొట్టి నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని వారు విద్యార్థులకు సందేశం ఇచ్చారు.
ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు మాట్లాడుతూ నేడు దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం స్ఫూర్తితో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని, రాష్ట్రంలో హాస్టల్ విద్యార్థుల ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన పట్టించుకోని ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఉద్యమాలు నిర్వహిస్తామని, మెడికల్ విద్యార్థులకు రిజర్వేషన్లు అమలు చేయకుండా సీట్లను అమ్ముకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి 107,108 జీవోలను రద్దు చేసేంత వరకు పోరాటాలు నిర్వహించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ విద్యార్థులకు జరుగుతున్నటువంటి అన్యాయం పైన పోరాటాలు నిర్వహించి 100% మెడికల్ సీట్లను కన్వీనర్ కోటాలనే భర్తీ చేసేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

# అంగన్వాడి వర్కర్స్ కు ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలి.

అంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు12:
అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నంద్యాల జిల్లా కమిటీ సమావేశం స్థానిక నరసింహయ్య భవనంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి అధ్యక్షతన జరిగినది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.యేసు రత్నం ఏ నాగరాజు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నంద్యాల జిల్లా కార్యదర్శి పి నిర్మల మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు ఎఫ్ ఆర్ ఎస్ ను వెంటనే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ కు వేతనాలు పెంచుతామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట ఇచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన నేటికీ మాట నిలబెట్టుకోలేదని వారు అన్నారు అంగన్వాడి వర్కర్స్ పైన యాపుల పేరు మీద అధిక పని భారం మోపుతూ ఉన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఆందోళన చేస్తున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అంగన్వాడీల శ్రమను దోచుకుంటుందని వారు అన్నారు. కూరగాయల బిల్లులు నాలుగు నెలలుగా రావడంలేదని హౌస్ రెంటు నాలుగు నెలలుగా రావడంలేదని




వారన్నారు నెల నెల సక్రమంగా వేతనాలు అందక అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడి వర్కర్స్ కు అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలుకు చర్యలు తీసుకోలేదని జగన్మోహన్ రెడ్డి మాట ఇస్తే మాట తప్పడని వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుంది కానీ అంగన్వాడి వర్కర్స్ కి ఇచ్చిన మాట నాలుగు సంవత్సరాలు పూర్తయిన అమలుకు ఎందుకు చర్యలు తీసుకోలేదు వైఎస్ఆర్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని వారు అన్నారు 2017 సంవత్సరం నుంచి టీఏ బిల్లులు రావడం లేదని బియ్యము ఆయిల్ బ్యాళ్లు అంగన్వాడి సెంటర్స్ కు ప్రభుత్వం సరఫరా చేయడం లేదని అంగన్వాడి వర్కర్స్ స్టాక్ పాయింట్ నుంచి ఆటోలకు బాడుగలు పెట్టి తెచ్చుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే సరుకులు సరఫరా చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో అంగన్వాడి వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యులు డి నిర్మల సునీతమ్మ నాగరాణి మంజుల ప్రమీలమ్మ రాజ్యలక్ష్మి నాగలక్ష్మి నాగమణి పద్మావతి ఉదయిని మదర్ బి ఎంకమ్మ సరస్వతమ్మ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# విద్యా దానం...స్థల దానం చేసిన మహనీయుడు.

## - మీడియా పిల్లల ఉన్నతికి చేయూత. -ప్రభుత్వాలు,నేతలు ఆదుకొకపోయినా.

## - నేనున్నాను అంటూ ముందుకొచ్చిన మనసున్న మారాజు.- ఆగస్ట్ 15 నుంచి విస్తృత కార్యక్రమాలు.

## - ఒకే ఒక్కరూ..శ్రీ కేశవ రెడ్డి విద్యా సంస్థల అధినేత. -నాగిరెడ్డి "కేశవ రెడ్డి".

అంధ్రప్రగతి నంద్యాల ఆగస్ట్ 12:

సమాజంలో ముగ్గురిని జీవితాంతం మరచిపోలేరు.జన్మనిచ్చిన తల్లిదండ్రులు,విద్యా బుద్దులు నేర్పించే గురువులు,పుట్టిన దేశం తో పాటు దైవాన్ని మరచిపోరు.భూమిపై పడ్డ ప్రతి ఒక్కరూ ఉన్నతంగా జీవించడానికి మొదటగా తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేస్తారు.పిల్లల ఊహ వచ్చిన తర్వాత పాఠశాలల్లో గురువులు నేర్పించే విద్య వారి జీవితాల్లో వెలుగులు నింపుతాయి.పిల్లలు ప్రయోజకులు గా మారినప్పుడు తల్లిదండ్రుల సంతోషం చెప్పలేము.ఫ్రాక్షన్ గ్రామంలో ఒక చిన్న పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తూ పాఠశాలలో ఎందరో విద్యార్థుల తల్లిదండ్రుల బాదలు కళ్ళారా చూసి చలించారు.ఊరు కానీ ఊరులో గతంలో తన వద్ద చదువుకున్న ఎందరో విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలతో నంద్యాలలో చిన్న పాఠశాల ఏర్పాటు చేసి విద్యలో వున్న టాలెంట్,అణుకువ,మంచి పేరు వుండడంతో అనతి కాలంలోనే మంచిపేరు సంపాదించుకున్నారు.నంద్యాల టూ రాజధాని అన్న చందంగా వుమ్మడి రాష్ట్రంలో నీ అన్నీ జిల్లాల్లో విద్యా సంస్థలు నెలకొల్పి ఎందరో విద్యార్థులను ప్రయోజనం లోకి తీసుకొచ్చారు.ప్రభుత్వాలు,నేతలు చేయలేని పని చేసి నేటికీ శబాష్ అనిపించుకున్నారు.ప్రభుత్వాలకు,ప్రజలకు,అధికారులకు వారధులుగా ఒక్క రూపాయి జీతాలు లేకుండా రాత్రి పగలు అనే భేదంలేకుండ ప్రాణాలు పణంగా పెట్టీ పని చేస్తున్న పాత్రికేయులు.వరి పిల్లల చదువుకు ఒక్క రూపాయి ఫీజు తీసుకోకుండా నర్సరీ నుంచి పదవతరగతి వరకు ఉచిత చదువుతో పాటు స్థలాన్ని వుంచితంగా అందించిన మనసున్న మారాజు శ్రీ కేశవ రెడ్డి విద్యా సంస్థల అధినేత నాగిరెడ్డి కేశవ రెడ్డి అనడంలో అతిశయోక్తి .నంద్యాలకు చెందిన ఎందరో పాత్రికేయుల పిల్లలు వారి వద్ద విద్యాభ్యాసం చేసి నేడు ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక సమాజం కోసం పాత్రికేయ వృత్తిలో వుంటూ కేవలం యాడ్స్ తో జీవితాలు నెట్టుకొస్తున్న తరుణంలో నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చి పిల్లలకు చదువుతో పాటు,సొంతింటి కళ నెరవేరే విధంగా అప్పట్లో పని చేసిన పాత్రికేయులకు సొంత స్థలాన్ని ఉచితంగా అందించిన మహనీయుడు.వివరాల్లోకి వెళితే నంద్యాలకు రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చిన విద్యా స్తంస్తల్లో ఒకరు కేశవ రెడ్డి.ఫ్యాక్షన్ గ్రామంగా అప్పట్లో పేరున్న ఆళ్లగడ్డలో ఒక పాఠశాలలో కేశవ రెడ్డి ప్రధానోపాధ్యాయులు గా పని చేశారు.విద్యార్థులను క్రమశిక్షణగా పెడుతూ, విద్య పై ఆసక్తి ఉండేవిధంగా విద్యార్థులకు పాఠాలు చెప్పించడం కొద్ది కాలంలో మంచి పేరు సంపాదించుకున్నారు.విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులకు తన వంతుగా ఏదైనా సహాయం చేయాలనే ఉద్దేశంతో నంద్యాలలో విద్యాలయాన్ని నెలకొల్పారు.తక్కువ ఫీజులు,మంచి విద్యాభ్యాసం వుండడంతో అన్నీ ప్రాంతాల్లో కొద్ది సమయంలోనే బ్రాంచీలు నెలకొల్పారు.దీంతో వుమ్మడి రాష్ట్రంలో పలు శాఖలు ఏర్పాటు చేశారు.కేశవ రెడ్డి విద్యాస్తంస్తలో చదివిన విద్యార్థులకు గట్టి పునాది వేయడంతో విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉన్నత చదువులు లో రాణించి నేడు మంచి పొజిషన్లో వున్నారు.అధినుంచి ఆయనకు దైవబలం తో పాటు మీడియా సహకారం వుండేది.మీడియా ఇబ్బందులు గుర్తించి ప్రభుత్వం ,నేతలు ఆధుకొకపోయినా వారి పిల్లలకు ఉచిత చదువు అందించారు.ఉచిత చదువుతో పాటు మీడియా కు అన్నీ విధాలుగా సహకరించే వారు.కొన్ని రోజులు ఆయనకు గ్రహణం పట్టడంతో అందరికీ దూరమయ్యారు.సొంత విషయాలు మనకు అవసరం లేదు.గ్రహణం విడిచి పోవడంతో మనకు ఆగస్ట్ 15 న స్వాతంత్రము ఎలా వచ్చిందో అదే విధంగా కేశవరెడ్డి ఆగస్ట్ 15 నుంచి గతంలో మాదిరిగా విస్తృతంగా కార్యక్రమాలకు నాంది పలుకుతున్నారు.ఈ నేపథ్యంలోనే నంద్యాలలో పలు విద్యా స్తంస్తలు లో చదివిన విద్యార్థులు నంద్యాలకు



పెరుతేసుకొని రావడంలో ప్రధాన పాత్ర పోషించాయి.చిన్నతనంలో విద్యార్థులకు పునాదులు కేశవ రెడ్డి వేస్తే,ఇంటర్ లో రావూస్ విద్యా సంస్థల అధినేత అప్పారావు విద్యార్థులకు మంచి చదువు ఇచ్చి విద్యార్థులకు పిల్లర్లు గట్టిగా వేసి తన వంతు పాత్ర పోషించారు.ఇంజనీరింగ్ విద్య అంటేనే భయపడే పరిస్థితుల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన ఫీజ్ రీ యంబర్స్ మెంట్ ద్వారా ప్రభుత్వం చెల్లించే ఫీజ్ 35 వేల తోనే తో ఎస్వీ ఆర్ కళాశాల అధినేత వెంకట రామిరెడ్డి ఆయన కుమారుడు దినేష్ రెడ్డి సహకారంతో ఎందరో విద్యార్థులు బి టెక్ పూర్తి చేసి పెద్ద,పెద్ద కంపెనీలలో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తూ లక్షలు జీతాలు తీసుకుంటున్నారు.మరో వైపు డిగ్రీ,పీజీ చదువుపై ఆసక్తి వున్న విద్యార్థులకు నేను వున్నాను అంటూ శ్రీ రామకృష్ణ డిగ్రీ,పీజీ కళశాల అధినేత శ్రీ జి.రామకృష్ణా రెడ్డి ముందుకొచ్చారు.ఆయన కళాశాలల్లో చదివిన విద్యార్థులకు క్రమశిక్షణ,దేశ భక్తి,సమాజంలో పెద్దలలో ఎలా మాట్లాడాలి,దేశం మనకు ఏమి ఇచ్చింది కాదు,మనము దేశానికి ఏమి ఇచ్చాము అనే విధంగా ఉండాలని విద్యార్థుల్లో అన్నీ రంగాల్లో ముందు వుండే విధంగా చేసిన ఘనత ఆయనకే దక్కింది.దేశం లోని ఏ రాష్ట్రాల్లో బ్యాంకింగ్ లో వివిధ హోదాల్లో ఉద్యోగాల్లో వుండడానికి ప్రధాన కారణం శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరి రెడ్డి కే దక్కుతుంది.బ్యాంకులో ఉద్యోగం చేస్తూ తీరిక సమయాల్లో అప్పట్లో కొందరికి బ్యాంక్ ఉద్యోగాలకు సరిపడే విద్యను కొందరికి బోధించే వారు.ఆయన వద్ద బ్యాంకింగ్ లో మెళుకువలు తీసుకున్న వారు బ్యాంక్ ఉద్యోగాల్లో అవలీలగా విజయం సాధించారు.బ్యాంకుల్లో ఉద్యోగాలు రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాల శ్రీ గురురఘువేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ కు మంచి పేరు వచ్చింది.విద్యా సంస్థ అధినేత దస్తగిరి రెడ్డి మనసు వెన్న అని కొందరికే తెలుసు.ఆ మనసు వెన్న ఎలా వుందంటే ఆయన వద్ద చేరిన ఏ విద్యార్థి కి కేవలం 10 వేలు ఫీజు తీసుకొని ఉద్యోగం వచ్చినంత వరకు ఫీజు తీసుకోకుండా బ్యాంక్ ఉద్యోగాలపై శిక్షణ ఇస్తారు.నాటి నుంచి నేటి వరకు దేశంలో వివిధ రాష్ట్రాల్లోని పలు బ్యాంకుల్లో దాదాపు నాలుగు వేల మంది ఉద్యోగాలు సంపాదించారు.నంద్యాల కు కేశవరెడ్డి,అప్పారావు,రామకృష్ణా రెడ్డి,వెంకట రామి రెడ్డి,దినేష్ రెడ్డి,దస్తగిరి రెడ్డి లాంటి వారు విద్యార్థులకు పునాది,పిల్లర్,స్లాబ్ వేసి ఎందరో విద్యార్థులకు పునర్జన్మ నిచ్చిన గురువులందరికీ నాటి విద్యార్థిగా పాదాభి వందనాలు. వారి వద్ద విద్యను అభ్యసించిన వారు డాక్టర్లు,లాయర్లు,పోలీసులు,ప్రభుత్వ ఉద్యోగాలు,విదేశాల్లో,ఇంజనియర్లు,పాత్రికేయులు,రాజకీయ నాయకులు గా మన ముందుకు తీసుకొని రావడానికి ఎందరో గురువుల కృషి మరచిపోలేని ది.పెద్ద,పెద్ద కార్పొరేట్ పాఠశాలలు,కళాశాలలు లో చదివిన వారి కంటే నంద్యాలలో చదివిన ఎందరో ప్రయోజకులు గా తీర్చి దిద్దుతున్న గురువు లందరికీ శత కోటి వందనాలు.

## ప్రతినెల 12వ తేదీ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో మలార్పణ.

అంధ్రప్రగతినంద్యాల ఆగస్టు 12:

స్థానిక నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలోని స్వామి వివేకానంద సెంటర్ నందు ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని సంవత్సరకాలం ప్రతి మాసం 12వ తేదీ న శ్రీ గణేష్ ఉత్సవ కేంద్ర సమితి కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో ఒక్కొక్క స్కూల్లు, కాలేజీలో మాస దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని, కమిటీ వారు నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కేంద్ర సమితి కమిటీ వారు మాట్లాడుతూ, ఈ స్వామి వివేకానంద కాంశ్య విగ్రహాన్ని సమర్పించిన దాత శ్రీరామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి అని, మరొక మారు వారు గుర్తు చేశారు. స్వామి వివేకానంద వారు అతి చిన్న వయసులోనే, ఎన్నెన్నో కార్యక్రమాలు, ఉపన్యాసాలు, బోధనలు, చేసి ఎంతోమంది స్ఫూర్తిదాయకమనీ, అంతేకాకుండా భూత భవిష్యత్ వర్తమాన కాలాలకు మరియు యువతకు ఆదర్శంగా నిలిచారు. ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని వారు పిలుపునిచ్చారు. అంతేకాకుండా స్వామి వివేకానంద జన్మదిన జనవరి 12వ తేదీన అన్ని స్కూళ్లు కాలేజీలు కలగలుపుకుని పెద్ద ఎత్తున ర్యాలీ చేసి ఆయన జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా జరిపించాలని గణేష్ ఉత్సవ సమితి నంద్యాల జిల్లా కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులు స్వామి వివేకానంద వారి కి మాలార్పణ చేసి స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కేంద్ర సమితి కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శులు చలం బాబు,



నిమ్మకాయల సుధాకర్,డమాం శంకర్, వెంకటరమణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపల్ కార్యాలయంలో నా భూమి నా దేశం మట్టి నాదేశం కార్యక్రమం.



అంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు12:

నంద్యాల మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోని భాగంగా దేశం కోసం త్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ వీరుల కుటుంబాలకు గౌరవప్రదంగా శాలువా మరియు పూలదండతో వారికి సత్కరించారు మరియు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు, మరియు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ పొచ బ్రహ్మానంద రెడ్డి గౌరవ నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్ బాషా ప్రభుత్వ సలహాదారు హబిబుల్లా మరియు మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి మాబున్నిసా,మున్సిపల్ కమిషనర్ మరియు కో ఆప్షన్ మెంబర్లు పడకండ్ల సుబ్రమణ్యం గారు,సలాముల్ల మరియు కౌన్సిలర్ లు అధికారులు పాల్గొన్నారు

## నారా లోకేష్ తో యువగళం పాదయాత్రకు మద్దతు తెలిపిన ఏవి జస్వంతి.

ఆంధ్ర ప్రగతి పెద్దకూరపాడు ఆగస్టు 12:. గుంటూరు జిల్లా పెద్దకూరపాడు నియోజకవర్గం లో 182వ రోజు కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ్వగలం పాదయాత్రలో టిడిపి యువకిశోరాలు బోండా సిద్ధార్థ ఏవి జస్వంతిలు శనివారం పాల్గొన్నారు.. ఇటీవల అమెరికా నుంచి వచ్చిన బోండా సిద్ధార్థ ఏవి జస్వంతిలు యువ్వగలంలో మేము సహితం అంటూ నారా లోకేష్ వెంట అడుగులో అడుగు వేస్తూ నడిచారు. రాష్ట్రవ్యాప్తంగా యువతలో స్ఫూర్తి నింపుతున్న యువగలం పాదయాత్ర రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా ముందుకు కొనసాగుతున్నది.



## రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ ర్యాలీ.

### -ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీ ప్రారంభించిన రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల అధ్యక్షులు దండే దస్తగిరి.

అంధ్రప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు12:

నంద్యాల మండలం కానాల గ్రామంలో ఉన్న నారాయణ పాండే యు.పి పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ పాండే తెలిపారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ నంద్యాల అధ్యక్షులు దండే దస్తగిరి ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ దండే దస్తగిరి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్రం సిద్ధించడానికి కష్టపడిన ఎందరో మహానుభావుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని కష్టపడాలని,ఎవరి బాధ్యతలను వారు సక్రమంగా నిర్వహిస్తే దేశం అభివృద్ధి చెంది దేశ ప్రజలు కూడా అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ట్రెజరర్ బాలకృష్ణ, కార్యదర్శి సుధా ప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది.



## పద్మావతి నగర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులపై చీటింగ్ కేసు నమోదు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 12:. పద్మావతి నగర్ సొసైటీ మాజీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ప్రస్తుత అధ్యక్షుడుపై చీటింగ్ కేసు నమోదుగతంలో సొసైటీకి డబ్బులు కట్టించుకొని స్థలం ఇవ్వకుండా మోసం చేసిందని బాధితుడు సుధాకర్ స్పందనలో ఎస్పీకి ఫిర్యాదు.భాదితుడి ఫిర్యాదు మేరకు అప్పటి కమిటీ అధ్యక్షుడు కటకం భరత్ కుమార్ కార్యదర్శి కామిని పుల్లయ్యతో పాటు ప్రస్తుత అధ్యక్షుడు కటకం శశిధర్లపై కేసు నమోదువరుసగా రెండు చీటింగ్ కేసులు నమోదుమరో చీటింగ్ కేసు నమోదుకు రంగం సిద్ధంపరారీలో కొందరు నిందితులు?కటకం భరత్ కుమార్ వర్గంపై వరుసగా మూడు చీటింగ్ కేసులు నమోదు



# పెద్దిరెడ్డిది యాదవులపై ప్రేమ కాదు ధృతరాష్ట్ర కౌగిలి.

అంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు 12:

పుంగనూరు వచ్చే యదు వీరులు ఒక్కసారి ఆలోచించుకోవాలి.మీ పదవుల కోసం ప్రలోభాల కోసం జాతిని తాకట్టు పెట్టొద్దు.పోరాడే వారికి చేయందించు. అంతేకానీ జాతికి ద్రోహం చేయొద్దు. పుంగనూరులో బీసీ రామచంద్ర యాదవని ఢీకొనలేక పెద్దిరెడ్డికి ఈరోజు యాదవులు బీసీలు గుర్తుకొచ్చారు. ఎంతమంది యాదవులను నీ మంచం మీద కూర్చోబెట్టుకుంటున్నావ్ పెద్దిరెడ్డి. నీతో సమానంగా కూర్చుంటే జీర్ణించుకోలేని నువ్వు యాదవులకు ఎలాంటి మేలు చేస్తాఓ ఒక్కసారి తెలియపరచాలి. యాదవులపై భౌతిక దాడులు చేసి భయభ్రాంతుల కు గురిచేసి పుంగనూరులో విద్యా ఉద్యోగాలకు ప్రాధాన్య మిచ్చిన రామచంద్ర యాదవ్ గారు పెట్టిన జాబ్



మేళా పై దాడులు చేయించి వేలాదిమంది బీసీ సోదరుల జీవనోపాధిపై దెబ్బ కొట్టిన నీకు యాదవులు బీసీలు ఇప్పుడు గుర్తుకు వచ్చారా. రాజకీయంగా ఎదుర్కోలేక బీసీ సోదరుడు రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి చేసి రాక్షసానందం పొందింది నువ్వు కాదా. ఇదే కాక గత నెల 29వ తేదీన పెద్దిరెడ్డి మండలంలోకి రామచంద్ర యాదవ్ ను రాకుండా అడ్డగించుకొని రెండువేల మంది రౌడీలు గుండాలకు రాళ్లు కట్టెలు గొడ్డళ్లు కొడవళ్ళు ఇచ్చి పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని దారులకు బారికేట్లు అడ్డుపెట్టి నీ సొంత మండలంలోకి రాకుండా అడ్డుకొని రాక్షసానందం పొందిన నువ్వు యాదవులకు న్యాయం చేస్తానని ఆత్మీయ సమావేశం పెట్టడం నక్కకు నామాలు పెట్టినట్టు ఉంది. యాదవులను మోసగించడానికి నువ్వు మీటింగ్ పెడితే నీ మీటింగ్ కు రావటానికి యాదవ్ బిడ్డలకు యాదవ్ సోదరులకు యాదవ్ సింహాలకు సిగ్గు లేదనుకున్నావా పెద్దిరెడ్డి.. అంటూ జిల్లా అధ్యక్షులు వై. నాగ శేషు మండిపడ్డారు.

## నూతన ఆళ్లగడ్డ రూరల్ సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన టౌన్ ఎస్సై..

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 12:




ఆళ్లగడ్డ రూరల్ నూతన సీఐ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన హనుమంత నాయక్ ను ఆళ్లగడ్డ అర్బన్ ఎస్ఐ వెంకటరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నూతన సీఐ హనుమంత నాయక్ కు స్వాగతం పలికారు. అనంతరం ఆళ్లగడ్డ టౌన్ లో శాంతిభద్రతల కోసం పోలీస్ శాఖ చేపట్టిన కార్యక్రమాలను సిఐ హనుమంత నాయక్ ఎస్సై వెంకటరెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

## రోడ్ల విస్తరణ పేరుతో పేదల ఇండ్లను ఖాళీ చేయించడం సరికాదు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 12:

మా ప్రభుత్వం పేదల దళితుల బీసీల మైనార్టీల ప్రభుత్వమని చెప్పే సీఎం జగన్మోహన్ రెడ్డి బొగ్గులేని ఏరియాలో ఉన్న పేదల ఇండ్లను రోడ్ల విస్తరణ హైవే రోడ్డు పేరుతో ఖాళీ చేయించడం సరైనది కాదు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వము ఉన్నప్పుడు సబ్ కలెక్టర్గా మాధవి లత గారు ఉన్నప్పుడు తొలగిస్తుంటే నేను మాధవిలత తో మాట్లాడి ఆ రోజుల్లో ఆ ఇండ్లను కూల్చకుండా ఆపుదల చేసినా నాటి నుండి నేటి వరకు ఎటువంటి హైవే రోడ్డు రాలేదు బైపాస్ రోడ్డు ఏర్పడి అక్కడి నుండి వెళ్ళిపోతున్నాయి కావున పేదల ఇండ్లను ఖాళీ చేయించకుండా వారికి కోర్టులో ఉన్న బొగ్గు చేను గాని అలాగే ఎస్పి రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు శిల్పా మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా మొదటిసారి గెలిచినప్పుడు సొంత నిధులతో అక్కడ మసీదు మన్యం మూలసాగరం పీర్ల చావిడి స్థలాలను కొనుగోలు చేశారు. ఆ రోజుల్లో బొగ్గు చేను కొనుగోలు చేసినప్పుడు టిడిపి ప్రభుత్వంలో సొంత భూమి ఉన్న ఆమె కోర్టుకెళ్ళింది అలాగే ముస్లిం కు సంబంధము అని ఒక బోర్డు స్థలమని కోర్టుకెళ్లినారు. కోర్టులో తీర్పులు రైతుల భూములని తెలిసి చివరి దశలో ఉన్నవి ప్రభుత్వం తలుచుకుంటే ఒక రోజులో ఆ భూములను స్వాధీనం చేసుకుని పేదలందరికీ ఎస్పీ రెడ్డి శిల్పా మోహన్ రెడ్డి ఇచ్చినట్లు పట్టాలు ఇచ్చి వేయవచ్చు లేదా ఆమె భూమి కూడా బొగ్గుచేను అంటారు పేదలకు కోర్టు తీర్పు తుది దశలో ఉంది కాబట్టి ఇవ్వచ్చు అమరావతిలో కోర్టు తీర్పు ఉన్న 50వేల మందికి రైతుల భూములను సీఎం పంపిణీ చేశారు మరి ఇక్కడ మరొక న్యాయం ప్రభుత్వం వైపు ఏ లాయర్ నోరు ఇప్పరు కోర్టుకు వెళ్లారు కావున అన్యాయం జరుగుతుంది. ఇప్పటికైనా స్పందించి ఎమ్మెల్యే కోర్టు తీర్పును చట్టపరిధిలోనే ముగింపు చేసి ఇవ్వచ్చు రైతులు కూడా సుముఖంగా ఉన్నట్లు తెలిసింది పేదల బ్రతుకులు బడుగు బలహీన వారి బ్రతుకులు బజారున పడకుండా చూసే బాధ్యత వైఎస్ఆర్ ప్రభుత్వానిదే అని తెలిపిన ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్ మస్తాన్వలి నంద్యాల

## సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజుకు కొమ్మినేని సత్కారం.

ఆంధ్ర ప్రగతి విజయవాడ ఆగస్టు 12:.

సీనియర్ జర్నలిస్ట్, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష్యులు నిమ్మరాజు చలపతిరావు ని ఎపి మీడియా అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు సత్కరించారు. వ్యక్తిగతంగా తరచు జర్నలిస్టులను కలుస్తున్న కొమ్మినేని తన టూర్ లో భాగంగా ఈ రోజు కలిదిండి లో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో నిమ్మరాజు కుటుంబ సభ్యులు, జర్నలిస్టు మిత్రుల సమక్షంలో గత 40 ఏళ్ళుగా జర్నలిస్టుగా తాను చేస్తున్న సేవలకు గాను మీడియా అకాడమి చైర్మన్ అభినందిస్తూ షాలువా, పుష్పగుచ్ఛాలతో అభినందిస్తూ జ్ఞాపికను అందచేసారు. ఈ కార్యక్రంలో మీడియా అకాడమి కార్యదర్శి మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్, సీనియర్ జర్నలిస్ట్ శ్రీరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# పేరూరు గ్రామంలో టిడిపి నుండి వైఎస్సార్సీపీ లోకి బారి చేరికలు.

### -మాజీ మండల ఉపాధ్యక్షుడు శాగం తిరుపతి రెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు టీడీపీ నీ వీడి వైసిపి లో చేరిక

అంధ్రప్రగతి రుద్రవరం ఆగస్టు12:

పేరూరు గ్రామంలోని టిడిపి పార్టీ శ్రేణులు ఆళ్లగడ్డ పట్టణంలోని వై.యస్.ఆర్.సి.పి కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ నీటి జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర నాథ్ రెడ్డి, విజయ పాల డైరీ డైరెక్టర్ విజయ సింహా రెడ్డి మరియు రుద్రవరం మండల ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి సమక్షంలో పేరూరు గ్రామంలోనీ తెలుగుదేశం పార్టీకి చెందిన 20 కుటుంబాలు టీడీపీ నీ వీడి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.



ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నీటి జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి (నాని) విజయ పాల డైరీ డైరెక్టర్ విజయ సింహ రెడ్డి పార్టీ లో చేరిన వారికి కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈరోజు పేరూరు గ్రామం నుంచి టిడిపి పార్టీని వీడి వైఎస్ఆర్ పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని , పార్టీలో చేరిన వారందరికీ తమ పార్టీలో సముచితస్థానాన్ని కల్పిస్తామన్నారు.

ఈ సంధర్భంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అలాగే ఆళ్లగడ్డ లో ఎమ్మెల్యే గంగుల నాని హయాంలో అభివృద్ధిని చూసి పార్టీలోకి వస్తున్నట్లుగా తెలిపారు.

రాబోవు ఎన్నికల్లో గంగుల నాని గెలుపు కోసం గ్రామంలో అందరం ఐక్యతగా ఉండి చిత్తశుద్ధితో పని చేసి వైసీపీ పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు.

టీడీపీ నీ వీడి వైసీపీ పార్టీ లో చేరిన కోతి నాగన్న , కోతి సుబ్బారాయుడు , కోతి చిన్న నాగన్న , కోతి బాలనాగన్న , కోతి లక్ష్మి గురవయ్య , కోతి రామ గురవయ్య , కోతి మధుసూధన్ , కోతి బాలరాజు , కోతి నాగ శేషులు తదితరులు పార్టీ లో చేరినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకుడు మాజీ మండల ఉపాధ్యక్షుడు శాగం తిరుపతి రెడ్డి, శాగం కృష్ణారెడ్డి,సర్పంచ్ కోనేటి దేవదానం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలను బలవంతంగా ఖాళీ చేయిస్తే ఊరుకునే ప్రసక్తి లేదు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 12:.

నంద్యాలలోని బొమ్మ సత్రం నుంచి నూనె పల్లెకు వెళ్లే ఫ్లైఓవర్ వరకు రోడ్డు పక్కన నివాసం ఉంటున్న దళిత పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నివాసం కలరు ఎన్నో ఏళ్లుగా చుట్టుపక్కన పనులు చేసుకుంటూ రోడ్డు పక్కన నివాసం ఉంటున్న నిరుపేదలను బలవంతంగా కాళీ చేస్తే వారు ఎక్కడ ఉంటారని ఏమి తింటారని అధికారులను ప్రశ్నిస్తున్నాం అక్కడ ఉన్న చుట్టుపక్కల గల ఫ్యాక్టరీలలో పని చేసుకుంటూ జీవనోపాధి చేసుకుంటున్న వారిని బలవంతంగా కాళీ చెయిస్తె ఊరుకునే ప్రసక్తి లేదని గత యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ నంద్యాల సభలో మాట్లాడుతూ బొగ్గు లైన్ వాసులకు పునరావాసం కల్పించి ఖాళీ చేయించాలని అలాగె స్థానిక పార్లమెంట్ సభ్యుడు గట్టి ప్రోద్బావంతో రెవిన్యూ అధికారి వారిని ఖాళీ చేయించడానికి వెళ్లి నా సంగతి తెలిసిందే. ఎందుకంటే ఎంపీ హాస్పిటల్ కు ఫోర్ వే రోడ్డు కావాలని ఎంపీ నిధుల నుండి కొన్ని కోట్లు నిధులు తెచ్చుకొని రోడ్డు వేయాలని స్థానికంగా ఎన్నో ఏళ్ల నుండి ఉన్న దళిత పేద బడుగు వర్గాలు ఎక్కువగా ఉన్నారని వారికి పునరావాసం కల్పించి ఖాళీ చేయించాలని అదే విషయాన్ని నంద్యాలతెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి బాధితులకుహామీ ఇవ్వడం. జరిగింది.అక్కడ అధిక సంఖ్యలో పేద దళిత వర్గాల ప్రజలు అధికంగా ఉన్నారని ఓట్లు వేసాక ఒకమాట వేసిన తర్వాత ఒకమాట మాట్లాడడం. వైసార్సీపీ నాయకులకు అలవాటు అయిపోయింది. అని వారికి పునారావాసం




కల్పించిన తర్వాతే వారు కాళీ చేయడం జరుగుతుందని, వారికి తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సిసెల్ అధికార ప్రతినిధి మద్దికేర కైలాస్ అన్నారు.

## తిరుపతి నడక మార్గంలో చనిపోయిన చిన్నారి పై అనుమానాలు ఉన్నాయి.

### -నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు.

ఆంధ్ర ప్రగతి కోవూరు ఆగస్టు 12:.



తిరుపతి ఘాట్ రోడ్డులో మృతి చెందిన లక్షిత ఘటనపై స్పందించిన కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి. ఈ మృతి పైన చాలా అనుమానాలు ఉన్నాయి. బాలిక మృతి పట్ల తల్లితండ్రుల పైనే అనుమానం ఉంది. బాలిక తల్లితండ్రులను పోలీసులు విచారించాలి - వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి. చిన్నారి లక్షిత తల్లితండ్రుల మీద నాకు అనుమానాలున్నాయి: వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్తిరుపతి నుంచి తిరుమల కాలినడక మార్గంలో చిరుత దాడిలో చనిపోయిన చిన్నారి లక్షిత విషయంలో ఆ పాప తల్లితండ్రుల మీద అనుమానం ఉందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ సంచలన వ్యాఖ్యలు.

## భర్తలేని మహిళా పై వాలంటీర్ దాడి ...

### - పిల్లలు ముందే అసభ్య ప్రవర్తన.

ఆంధ్ర ప్రగతి గుడివాడ ఆగస్టు 12:.


గుడివాడ కార్మిక నగరం 26వ వార్డు సచివాలయం వాలంటీర్ ఆత్మహత్య ప్రయత్నం.

తోటి వాలంటీర్ నాగేంద్ర దుర్భాషలాడుతూ మీదకి కొట్టడానికి వచ్చాడని అది తట్టులేక ఆత్మహత్యకు పాల్పడిన ప్రతిపాటి చంద్రలీల.

ఎడ్యుకేషన్ సెక్రటరీ బేబీ దుర్గ,నాగేంద్ర ను చంద్రలేలా మీదకు ఉసిగొలిపినట్టు చెప్పింది.

భర్తలేని చంద్రలీల ఇద్దరు పిల్లలతో వాలంటీర్ గా విధులు నిర్వహిస్తున్న చంద్ర లీల ఐదువేల రూపాయలు జీతం చాలక ఓ నెల నుంచి వేరే ఉద్యోగం చేస్తుందనే కారణంతో ఎడ్యుకేషన్ సెక్రటరీ శ్రీనివాస్ అనే వాలంటీర్ కలిసి ఈమెను దుర్భాషలాడుతూ కొట్టేందుకు ప్రయత్నించారని సచివాలయంలో సిబ్బంది అందరూ ఉండగా గొడవ జరగడంతో తట్టుకోలేక ఇంటికి వచ్చి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపింది

విషయం తెలిసిన పక్కింటి వారు చంద్రలేలను హుటాహుటిన గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు





## ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయి సేవలు చిరస్మరణీయం

ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 12:.

ఆగస్టు 12 న ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయి గారి జయంతి సందర్భంగాలి డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో భారతదేశపు అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు ఆద్యుడు ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త విక్రం అంబాలాల్ సారాభాయి గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి, పేర్కొన్నారు.